# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

సోమవారం, హైదరాబాద్
11.08.2025

24 క్యారెట్లు 10,304.00 | కిలో వెండి 1,27,000 | 28 °C | సంపుటి:3 | సంచిక:224

www.vishalabharati.com


## బీజేపీలో చేరిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల



- - గువ్వల బాలరాజు బీఆర్ఎస్‌ను వీడిన సంగతి తెలిసిందే
- - అయితే ఆయన బీజేపీ కుండువా కప్పుకున్నారు
- - పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చేతుల మీదుగా సభ్యత్వం తీసుకున్నారు
- - ఎంపీ లక్ష్మణ్ పార్టీ కండువా కప్పి బాలరాజును ఆహ్వానించారు
- - పలువురు నాయకులు కూడా కమలం పార్టీలో చేరారు
  - గువ్వల తెలంగాణలో బీజేపీ బలపడుతోందన్నారు
- - నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు

2 లో



## హైదరాబాద్‌లో సీఎం రేవంత్
# ఆకస్మిక పర్యటన

- హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి
- రోడ్లపైకి మురుగు నీరు పొంగి ప్రవహిస్తూ తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది
- పలు కాలనీల్లో దుర్వాసన, రాకపోకల ఇబ్బందులు ఎదురవుతున్నాయి
- వాతావరణ శాఖ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది
- సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పరిసరాలను పరిశీలించేందుకు బయలుదేరారు
- హైడ్రా కమిషనర్‌తో కలిసి అమీర్‌పేట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు
- మైత్రీవనం సమీపంలోని గంగుబాయి బస్తీని సందర్శించారు
- సీఎం బస్తీవాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు విన్నారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాల్లో మురుగునీరు రోడ్లపైకి పొంగి ప్రవహిస్తూ, ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ముఖ్యంగా కాలువలు పొంగిపోవడం, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడంతో పలు కాలనీల్లో దుర్వాసన, రాకపోకల ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇదే సమయంలో వాతావరణ శాఖ మరిన్ని భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించడం, పరిస్థితి మరింత ఆందోళన ... మిగతా 2 లో





# కవిత దారేది... గమ్యమేది?

ఇంతకాలం బీఆర్ఎస్ పార్టీలో కల్వకుంట్ల కవిత ఓ యువరాణిలా గౌరవం పొందేవారు. కానీ తండ్రి కేసీఆర్‌ని, పార్టీని విమర్శించినప్పటి నుంచి కేసీఆర్‌తో సహా బీఆర్ఎస్ పార్టీలో గల్లీ స్థాయి నాయకుడు కూడా ఆమెను పట్టించుకోవడం లేదు. దీంతో ఒకప్పుడు తెలంగాణ రాజకీయాలలో షర్మిల ఏవిదంగా ఒంటరిగా తిరిగేవారో, ఇప్పుడు కల్వకుంట్ల కవిత కూడా తన సొంత గడ్డ మీద అలాగే ఒంటరిగా తిరుగుతున్నారు. - విశాలభారతి, స్టేట్ బ్యూరో

- బీఆర్ఎస్ పార్టీలో కవిత ఓ యువరాణిలా గౌరవం పొందేవారు
- పార్టీని విమర్శించినప్పటి ఆమెను పట్టించుకోవడం లేదు
- తన సొంత గడ్డ మీద అలాగే ఒంటరిగా తిరుగుతున్నారు
- తెలంగాణ జాగృతి కండువా వేసుకొని రాజకీయాలు చేస్తున్నారు
- బలం కూడగట్టుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు
- ఈప్రయత్నంలోనే సింగరేణి కార్మిక సంఘాలపై దృష్టి సారించారు
- సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడుతానని చెప్పారు
- ఆమె రాజకీయాలు ఎప్పుడు ఎలా మారుతాయో తెలియడం లేదు

2 లో



## రాహుల్ గాంధీ
# ఫేక్ ఇండియన్

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు భారతీయ జనతా పార్టీలో చేరారు. అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఇటీవల బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు సమక్షంలో ఆదివారం నాడు గువ్వల బాలరాజు కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనకు పార్టీ కండువా కప్పి బీజేపీలోకి మిగతా 2 లో

- గతంలో బీఆర్ఎస్ పార్టీ బీజేపీని సున్నా సీట్లు అని వెక్కిరించింది
- కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయిందని రామచందర్ రావు అన్నారు
- అసెంబ్లీ ఎన్నికల్లోనూ 13 శాతానికి పైగా ఓట్ల శాతం వచ్చిందన్నారు
- పార్లమెంట్ ఎన్నికల్లో 36 శాతానికి పైగా ఓట్లతో 8 సీట్లు నెగ్గింది
- రేవంత్ రెడ్డి కొన్ని రోజులైనా ఢిల్లీ వెళ్లకుండా హైదరాబాద్‌లో ఉండాలి
- ఓటమి భయంతో రాహుల్ గాంధీ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు



## గొంతులో మిర్చి బజ్జీ
# ఇరుక్కొని వ్యక్తి మృతి

మిర్చి బజ్జీ ఒక కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చించి

- మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలో ఘోరం జరిగింది
- అయ్యవారిపల్లి చెందిన 55 ఏళ్ల బలరాం గొంతులో బజ్జి ఇరుక్కుంది
- బజ్జీ గొంతులో ఇరుక్కోవడంతో ఊపిరి ఆడక విలవిలలాడిపోయాడు
- బలరాం పరిస్థితి చూసి కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు
- ఆస్పత్రి తరిలించగా ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు

విశాలభారతి, స్టేట్ బ్యూరో:
రోజువారీ భోజనం విషాదంగా మారింది. మిర్చి బజ్జీ తినడం ఒక కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది. మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన 55 ఏళ్ల బలరాం, శుక్రవారం రాత్రి భోజనం చేస్తున్నప్పుడు ఊహించని ప్రమాదం చోటు చేసుకుంది. అందరితో కలిసి నవ్వుతూ.. ఆప్యాయంగా గడిపిన బలరాం, ఒక్కసారిగా మిగతా 2 లో

## 10 ఏళ్లలో కేసీఆర్ ఒక్క ఇల్లు అయినా
# నిర్మించాడా?: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

- బీఆర్ఎస్ పార్టీపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు
- గత ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందని అన్నారు
- కమీషన్ల కోసమే మధ్యలో పనులను అర్ధాంతరంగా ముగించేసిందన్నారు
- జవహర్ ఎత్తిపోతల పథకానికి మంత్రి శంకుస్థాపన చేశారు
- అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందు సిద్ధంగా ఉన్నామన్నారు
- 10 ఏళ్లలో కేసీఆర్ ఒక్క ఇల్లు అయినా నిర్మించాడా అని ప్రశ్నించారు



విశాలభారతి, స్టేట్ బ్యూరో:
గత ప్రభుత్వం ప్రాజెక్టులను నిర్వీర్యం చేసిందంటూ బీఆర్ఎస్ పార్టీపై రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మండిపడ్డారు. కమీషన్ల కోసమే ... మిగతా 2 లో

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం
11.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com





# కవిత దారేది... గమ్యమేది?

- బీఆర్ఎస్ పార్టీలో కవిత ఓ యువరాణిలా గౌరవం పొందేవారు
- పార్టీని విమర్శించినప్పటి ఆమెను పట్టించుకోవడం లేదు
- తన సొంత గడ్డ మీద అలాగే ఒంటరిగా తిరుగుతున్నారు
- తెలంగాణ జాగృతి కండువా వేసుకొని రాజకీయాలు చేస్తున్నారు
- బలం కూడగట్టుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు
- ఈప్రయత్నంలోనే సింగరేణి కార్మిక సంఘాలపై దృష్టి సారించారు
- సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడుతానని చెప్పారు



కానీ ఆమె ఏనాటికైనా పరిస్థితులు మారకపోతాయా అనుకూలించకపోతాయా? అని ఆశగా ఎదురుచూస్తూ తెలంగాణ జాగృతి కండువా వేసుకొని రాజకీయాలు చేస్తున్నారు. బలం కూడగట్టుకోవాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈప్రయత్నంలోనే సింగరేణి కార్మిక సంఘాలపై దృష్టి సారించారు. దసరా తర్వాత తాను సింగరేణిలో పర్యటిస్తానని, వామపక్షాలతో కలిసి హెచ్ఎంఎస్ (హిందూస్తాన్ మజ్దూర్ సంఘం)తో కలిసి సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంతో పోరాడుతానని చెప్పారు.

ఆమె బీఆర్ఎస్ పార్టీకి అనుబంధంగా ఉన్న తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి గౌరవ అధ్యక్షురాలుగా ఉన్నారు. కానీ ఇప్పుడు ఆమెతో కలిసి ఫోటో దిగేందుకు కూడా ఎవరూ ఇష్టపడటం లేదు. కనుక వామపక్షాలు, హెచ్ఎంఎస్‌తో కలిసి పని చేస్తానంటున్నారు! కానీ ఆమె పరిస్థితి, ఆమె రాజకీయాలు ఎప్పుడు ఎలా మారుతాయో తెలీదు. కనుక ఆమె మాటలను నమ్మేందుకు ఎవరూ సిద్దంగా లేరు.

గతంలో ఆమె తండ్రి కేసీఆర్ అవసరమైనప్పుడు వామపక్షాలను వాడుకొని వదిలేశారు. కనుక ఇప్పుడు వామపక్షాలు ఆమె మాటలు నమ్మి బాసటగా నిలుస్తాయని అనుకోలేము. కనుక కల్వకుంట్ల కవిత ఈవిధంగా అగమ్యంగా ఇంకా ఎంత కాలం రాజకీయ ప్రయాణం చేస్తారో? ఆమె గమ్యం ఏమిటో? ఆమెకే తెలీని పరిస్థితి కనిపిస్తోంది.

బీఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు అత్యంత శక్తివంతురాలుగా కనిపించిన కల్వకుంట్ల కవిత, దాని నుండి బయటకు వస్తే ఇంత బలహీనంగా మారడం ఆశ్చర్యమే కాదు%ొ% ఆలోచింపజేస్తుంది కూడా. రాజకీయాలలో కూడా మహిళలు ఎవరో ఒకరి అండదండలు లేకపోతే ఒంటరిగా రాణించలేరా? రాణించాలనుకుంటే సమాజం తోడ్పడదా? అనే సందేహం కలుగుతుంది.

# రాహుల్ గాంధీ ఫేక్ ఇండియన్: రామచంద్రరావు

(మొదటి పేజీ తరువాయి)

ఆహ్వానించారు. న్యాయవాదిగా సేవలు అందించిన గువ్వల బాలరాజు చిన్న వయసులోనే ఎమ్మెల్యే అయి అట్టడుకు వర్గాల వారికి సేవ చేశారని, వారి అభివృద్ధి కోసం కృషి చేశారని కొనియాడారు. గువ్వల బాలరాజు అచ్చంపేట నియోజకవర్గానికే కాదు తెలంగాణ అభివృద్ధిలో భాగం కావాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు మాట్లాడుతూ.. గతంలో బీఆర్ఎస్ పార్టీ తమను సున్నా సీట్లు అని వెక్కిరించేవారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. మన బలం పెరిగింది. అసెంబ్లీ ఎన్నికల్లోనూ 13 శాతానికి పైగా ఓట్ల శాతం వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో 36 శాతానికి పైగా ఓట్లతో 8 సీట్లు నెగ్గింది. ఇప్పుడు బీఆర్ఎస్ పని సున్నా అయింది. తరువాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్లలో 70 శాతం వరకు ఓట్లు సాధించారు. కాంగ్రెస్ సీటును సైతం బీజేపీ కైవసం చేసుకుంది. తెలంగాణలో బీజేపీ అభివృద్ధి చెందుతోంది అనడానికి ఇవే నిదర్శనం.

**రేవంత్ రెడ్డి కొన్ని రోజులు హైదరాబాద్‌లోనే ఉండాలి...**

హైదరాబాద్‌లో భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని రోజులైనా ఢిల్లీ వెళ్లకుండా హైదరాబాద్‌లో ఉండాలి. మీ శాఖల పని ఎవరు

- గతంలో బీఆర్ఎస్ పార్టీ బీజేపీని సున్నా సీట్లు అని వెక్కిరించింది
- కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయిందని రామచందర్ రావు అన్నారు
- అసెంబ్లీ ఎన్నికల్లోనూ 13 శాతానికి పైగా ఓట్ల శాతం వచ్చిందన్నారు
- పార్లమెంట్ ఎన్నికల్లో 36 శాతానికి పైగా ఓట్లతో 8 సీట్లు నెగ్గింది
- రేవంత్ రెడ్డి కొన్ని రోజులైనా ఢిల్లీ వెళ్లకుండా హైదరాబాద్‌లో ఉండాలి
- ఓటమి భయంతో రాహుల్ గాంధీ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు



చూస్తారు. వాజ్‌పేయి ప్రభుత్వం నుంచి నేటి మోదీ వరకు ఎవరూ హైదరాబాద్‌ను విస్మరించలేదు. తెలంగాణనే బీజేపీకి గేట్ వే. గువ్వల బాలరాజుతో పాటు పలువురు బీజేపీలో చేరుతున్నారు. తాను చేసిన జిల్లా పర్యటనలో భాగంగా 16 జిల్లాలకు వెళ్లి వేల కార్యకర్తలను కలిశాను. ప్రజా సమస్యల మీద వేలాది ఫిర్యాదులు వచ్చాయి. అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రజలు రెండు పార్టీలకు అవకాశం ఇచ్చి చూశారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీజేపీనే. త్వరలో మిగతా జిల్లాల్లో పర్యటనలు మొదలుపెడతాను. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అఖండ విజయం సాధించాలి.

**రాహుల్ గాంధీ ఫేక్ ఇండియన్...**

హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ గెలిచిన సమయంలో రాహుల్ గాంధీకి ఫేక్ ఓట్లు అనేది గుర్తుకురాలేదు. మహారాష్ట్ర, హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోయిన తరువాత బిహార్ విషయం బయటకు తీసి %ా×=% అంశంపై దుష్ప్రచారం చేస్తున్నారు. బిహార్ లో కూడా ఓడిపోతామన్న భయంతో రాహుల్ గాంధీ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. ఫేక్ ఇండియన్ అయిన రాహుల్ గాంధీకి ఫేక్ ఓట్ల మీద మాట్లాడే నైతిక హక్కులేదు. ఆపరేషన్ సిందూర్ మీద అవాస్తవాలు ప్రచారం చేయడం, ఎన్నో విషయాలు వ్యతిరేకించిన నువ్వు కచ్చితంగా ఫేక్ ఇండియన్. బిహార్ లో ఓటమి భయంతో ముందుగానే ఫేక్ ఓట్లు, ఓట్ల చోరీ అని ఆరోపణలు చేస్తున్నాడు రాహుల్ గాంధీ. రాతపూర్వకంగా ఫిర్యాదులు చేయమంటే చేయడు. కొన్ని రాష్ట్రాల్లో బీజేపీ ఓడిపోయింది. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో బీజేపీ ఓడిపోవడం నిజం కాదా అని ప్రశ్నించారు.

# బీజేపీలో చేరిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బీఆర్ఎస్ ను వీడిన సంగతి తెలిసిందే. అయితే ఆయన ఏ పార్టీలో చేరుతానే చర్చ కొద్దిరోజులుగా నడుస్తోంది. అయితే ఆయన బీజేపీ కుండువా కప్పుకున్నారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు చేతుల మీదుగా సభ్యత్వం తీసుకున్నారు. ఎంపీ లక్ష్మణ్%ొ% పార్టీ కండువా కప్పి బాలరాజును ఆహ్వానించారు.

గువ్వలతో పాటు అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు కూడా కమలం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన గువ్వల తెలంగాణలో బీజేపీ బలపడుతోంద న్నారు. బీజేపీని ఎగతాళి చేసిన బీఆర్ఎస్ పరిస్థితి ఇప్పుడు జీరోకి చేరిందని విమర్శించారు.

కార్యకర్తలతో చర్చించి రాజీనామా చేస్తే ఖచ్చితంగా బీఆర్ఎస్ నామీద గుడ్డ కాల్చి మీద వేసేదని బాలరాజు ఈ సందర్భంగా చెప్పుకొచ్చారు. అందుకే ఎవరితో చర్చించకుండా రిజైన్ చేశానని క్లారిటీ ఇచ్చారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తామని ఆ కార్యక్రమం అచ్చంపేట నుంచే మొదలుపెడతానని వ్యాఖ్యానించారు. పార్టీకి వచ్చిన తనకు అందరూ మద్దతుగా నిలవాలని కోరారు.

**కేటీఆర్ పై గువ్వల హాట్ కామెంట్స్...**

బీఆర్ఎస్ కు రాజీనామా చేసిన గువ్వల ఆ పార్టీ అధినాయకత్వంపై హాట్ కామెంట్స్ చేస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన కేటీఆర్ పై తీవ్రవ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తనకంటే పెద్దోడేమీ కాదన్నారు. విదేశాల్లో చదువుకుని ఉండొచ్చు కానీ.. తనకు ఉన్న అనుభవం కూడా కేటీఆర్ కు లేదని బలంగా భావిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఆకలి కేకలను వినిపించడం మొదలుపెడితే గ్రామాల్లో కేటీఆర్ ను అడుగుపెట్టనివ్వనంటూ వార్నింగ్ ఇచ్చారు.

ఇక గువ్వల బాలరాజు బీఆర్ఎస్ నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. విప్ గా కూడా పని చేశారు. 2009 ఎన్నికల్లో నాగర్ కర్నూల్ ఎంపీ

- గువ్వల బాలరాజు బీఆర్ఎస్‌ను వీడిన సంగతి తెలిసిందే
- అయితే ఆయన బీజేపీ కుండువా కప్పుకున్నారు
- పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చేతుల మీదుగా సభ్యత్వం తీసుకున్నారు
- ఎంపీ లక్ష్మణ్ పార్టీ కండువా కప్పి బాలరాజును ఆహ్వానించారు
- పలువురు నాయకులు కూడా కమలం పార్టీలో చేరారు
- గువ్వల తెలంగాణలో బీజేపీ బలపడుతోందన్నారు
- నరేంద్ర మోదీ నాయకత్వంలో పార్టీని బలోపేతం చేస్తామన్నారు



అభ్యర్థిగా కూడా పోటీ చేసి ఓడిపోయారు. సుదీర్ఘ కాలంపాటు ఆ పార్టీలో పని చేసిన గువ్వల అనూహ్యంగా రాజీనామా చేశారు. ఆయన నిర్ణయం పార్టీలోనే కాదు రాజకీయవర్గాల్లోనూ హాట్ టాపిక్ గా మారింది.

# 10 ఏళ్లలో కేసీఆర్ ఒక్క ఇల్లు అయినా నిర్మించాడా?: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు మధ్యలో పనులను అర్ధాంతరంగా ముగించేసిందని విమర్శించారు. ఆదివారం ఖమ్మం జిల్లా మధిర మండలం వంగవీడులో రూ. 630 కోట్లతో నిర్మించ తలపెట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కలిసి మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఇందిరమ్మ అంటేనే పేదల ప్రభుత్వమని ఆయన అభివర్ణించారు.

10 ఏళ్లలో కేసీఆర్ ఒక్క ఇల్లు అయినా నిర్మించాడా? అని ప్రజలను ఈ సందర్భంగా



ఆయన సూటిగా ప్రశ్నించారు. అలాగే గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సన్న బియ్యం పంపిణీ చేశాడా? అంటూ ప్రజలను అడిగారు. రూ. 12 వేల కోట్లతో ఆర్ అండ్ బి రోడ్లు నిర్మాణం చేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన ప్రజా సంక్షేమంపై మాత్రమే ఉంటుందని.. అంతే కానీ ఓట్లపై ఉండదంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. అపర భగీరథుడని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. నాగార్జున సాగర్ చివరి ఆయకట్టు రైతులకు తొలిసారి నీరు ఇచ్చేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కంకణం కట్టుకున్నారని తెలిపారు. దశబ్ద కాలంగా జవహర్ ఎత్తిపోతల పథకాన్ని నిర్వీరం చేసిన ఘనత గత ప్రభుత్వానికే దక్కుతోందని మండిపడ్డారు. నాగార్జునసాగర్ నీరు పాలేరు రిజర్వాయర్ ద్వారా వైరాకు అక్కడి నుంచి మధిర, ఎర్రిపాలెం మండలాలకు సాగునీరు.. తాగునీరు అందించేందుకు డిప్యూటీ సీఎం భట్టి ప్రణాళికలు రచించారని వివరించారు. అందుకు రూ.630. 30 కోట్లతో ఈ రోజు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టారని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి పనులతో రాష్ట్రాన్ని రేవంత్ సర్కార్ పరుగులు పెట్టిస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇళ్లు మంజూరు చేశామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. మాట ఇచ్చాం ఇల్లు పూర్తి చేస్తున్నాం.. అర్హులైన పేద ప్రజలు ఎవరూ కూడా ఇందిరమ్మ ఇళ్లు రాదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. తమ ప్రభుత్వంలో రైతులకు టింగు టింగు మంటూ వారి ఖాతాలో రైతు భరోసా పథకం కింద నగదు పంపిణీ జరిగిందన్నారు. భూ భారతితో రైతులకు అనుకూలమైన చట్టం చేశామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేదవానికి సేవ చేస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భరోసా ఇచ్చారు.

# తీజ్ వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్

దేవరుప్పుల, విశాలభారతి:

మండలం పెద్దతండా ( దోనబండ తండ) గ్రామంలో జరిగిన తీజ్ ఉత్సవాలలో పాల్గొన్న టిపిసిసి మెంబర్ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ మాట్లాడుతూ ఈ పండుగ ముఖ్య ఉద్దేశ్యం తరతరాల నుండి వస్తున్న బంజారా సంస్కృతి సాంప్రదాయాలను రక్షించడం అని,ఈ రోజు గిరిజనుల అందరము మన సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు , తాండలో వర్షాలు బాగా కురిసి ప్రతి తాండ ప్రకృతి పచ్చదనంతో కళకళలాడుతూ ఎప్పుడు పచ్చగా హరిత భరితంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుగులోత్ నరసింహ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బానోతు వెంకన్న, కంటెస్టెంట్ ఎంపీటీసీ రమేష్, భాస్కర్ ,సంతోష్ రాజు, సురేందర్,నునావత్ నరసింహ, యాకన్న,నరేష్ దళపతి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో సీఎం రేవంత్ ఆకస్మిక పర్యటన

- హైదరాబాద్‌లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి
- రోడ్లపైకి మురుగు నీరు పొంగి ప్రవహిస్తూ తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది
- పలు కాలనీల్లో దుర్వాసన, రాకపోకల ఇబ్బందులు ఎదురవుతున్నాయి
- వాతావరణ శాఖ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది
- సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా పరిసరాలను పరిశీలించేందుకు బయలుదేరారు
- హైడ్రా కమిషనర్‌తో కలిసి అమీర్‌పేట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు
- మైత్రీవనం సమీపంలోని గంగుబాయి బస్తీని సందర్శించారు
- సీఎం బస్తీవాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు విన్నారు

(మొదటి పేజీ తరువాయి)

కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా పరిసరాలను పరిశీలించేందుకు బయలుదేరారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి అమీర్‌పేట్ ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా మైత్రీవనం సమీపంలోని గంగుబాయి బస్తీని సందర్శించి, వర్షాల కారణంగా తలెత్తిన సమస్యలను ప్రత్యక్షంగా గమనించారు. బుద్ధనగర్ ప్రాంతంలో డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి, ఎక్కడ అడ్డంకులు ఉన్నాయో, ఎక్కడ మురుగు నీరు నిల్వవుతుందో అధికారులతో చర్చించారు.

ఈ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి బస్తీవాసులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు విన్నారు. వర్షపు నీరు, మురుగు నీరు కలిసి పోవడం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, రోడ్లపై నీరు నిల్వ ఉండటం వల్ల ఎదురయ్యే రవాణా సమస్యలు వంటి అంశాలను ప్రజలు వివరించగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సీఎం సూచనల మేరకు సంబంధిత శాఖలు తక్షణ శుభ్రపరిచే పనులు, నీటి ప్రవాహం సక్రమం చేసే చర్యలు చేపట్టనున్నాయి.

మరో వైపు, వర్షాల ప్రభావం మరింత తీవ్రమవుతుందనే అంచనాలతో హైడ్రా సిబ్బందిని పూర్తి స్థాయిలో అప్రమత్తం చేయాలని కమిషనర్ రంగనాథ్ ఆదేశించారు. వరదల కారణంగా తలెత్తే ఎలాంటి అత్యవసర పరిస్థితుల కైనా సిద్ధంగా ఉండేలా సిబ్బందికి ప్రత్యేక సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, నీరు నిలిచే ప్రదేశాల్లో వెంటనే చర్యలు తీసు కోవాలని, మురుగు నీరు , వర్షపు నీటిని తక్షణం తొలగించే పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు.

అదే విధంగా, వర్షాల సమయంలో ప్రజలు తమ భద్రతను ప్రాధాన్యంగా పరిగణించాలనీ, మ్యాన్‌హోల్స్‌కు దగ్గరగా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాగే విద్యుత్ స్తంభాలు, వైర్ల వంటి ప్రమాదకర ప్రాంతాల నుండి దూరంగా ఉండాలని సూచించారు. వర్షాల సమయంలో ఎటువంటి అవసరం లేకపోతే బయటకు వెళ్లకూడదని, తప్పని సరిగా వెళ్లాల్సి వస్తే సురక్షిత మార్గాలు మాత్రమే ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేసినట్లు, అత్యవసర పరిస్థితుల్లో హైడ్రా ప్రత్యేక బృందాలు తక్షణమే స్పందించేలా ఏర్పాట్లు పూర్తయ్యాయి. వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రజల సహకారంతో సమస్యలను వేగంగా పరిష్క రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేస్తాయని తెలిపారు.



# గొంతులో మిర్చి బజ్జీ ఇరుక్కొని వ్యక్తి మృతి

- మిర్చి బజ్జీ ఒక కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చింది
- మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలంలో ఘోరం జరిగింది
- అయ్యవారిపల్లి చెందిన 55 ఏళ్ల బలరాం గొంతులో బజ్జి ఇరుక్కుంది
- బజ్జీ గొంతులో ఇరుక్కోవడంతో ఊపిరి ఆడక విలవిలలాడిపోయాడు
- బలరాం పరిస్థితి చూసి కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు
- ఆస్పత్రి తరిలించగా ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు

(మొదటి పేజీ తరువాయి)

మిర్చి బజ్జీ గొంతులో ఇరుక్కోవడంతో ఊపిరి ఆడక విలవిలలాడిపోయాడు.

సాధారణంగా సాయంత్రం వేళల్లో బలరాం ఇంట్లో అందరితో కలిసి భోజనం చేసేవాడు. ఆ రోజు కూడా అలాగే జరిగింది.. ఎంతో ఇష్టంగా మిర్చి బజ్జీ తింటున్న సమయంలో అది గొంతులో ఇరుక్కోవడంతో ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యాడు. బలరాం పరిస్థితి చూసి కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. వెంటనే అతన్ని జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కానీ, దురదృష్టవశాత్తు ఆసుపత్రికి చేరుకునేలోపే బలరాం ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు.

ఇంటికి పెద్ద దిక్కుగా, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉన్న బలరాం అకాల మరణం కుటుంబ సభ్యులను తీవ్రంగా కలచివేసింది. నిన్నటి వరకు ఆరోగ్యంగా, సంతోషంగా ఉన్న వ్యక్తి ఈరోజు లేకపోవడం వారిని దిగ్భ్రాంతికి గురిచేసింది. బలరాం మరణాన్ని జీర్ణించుకోలేక కన్నీటి పర్యంతమయ్యారు. “మా నాన్న మాకు తీరని లోటు. ఆయన మరణం మమ్మల్ని మానసికంగా దెబ్బతీసింది” అని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బజ్జీ గొంతులో ఇరుక్కొని వ్యక్తి ప్రాణాలు కోల్పోవడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. “మిర్చి బజ్జీ ప్రాణాలు తీస్తుందని ఎప్పుడూ అనుకోలేదు” అని గ్రామస్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. బలరాం మరణ వార్త ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఈ విషయం మరింత చర్చకు దారితీసింది. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బలరాం మరణం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషాద ఘటన గ్రామంలో విషాద ఛాయలు నింపింది.

# విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం
11.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com

vishalabharathi Telugu Daily





## పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**తొర్రూర్, విశాలభారతి:**
పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో తొర్రూర్ డివిజన్ లో గణేష్ డయాగ్నస్టిక్స్ సెంటర్ నందు జరిగిన మీటింగ్‌లో రాష్ట్ర అధ్యక్షులు పి వీరయ్య పాల్గొని ల్యాబ్ టెక్నిషన్ల పలు సమస్యలపై మాట్లాడుతూ.. చైతన్య పరుస్తూ తొర్రూరు ప్రాంతంలోనున్న డయాగ్నస్టిక్ సెంటర్లు నడిపిస్తున్నా, మిత్రులు హాస్పిటల్స్‌లో వర్క్ చేస్తున్న టెక్నీషియన్లు అందరూ ఏకమై యూనిటీగా,సంఘముగా ఐక్యమత్యంతో ముందుకు కొనసాగాలని,సంఘం యొక్క అభివృద్ధికి కృషి చేయాలని, పలు సమస్యలుపై సమిష్టిగా అందరూ ఏకమై సమస్యలను పరిష్కరించుకోవాలని,నూతన నాయకత్వానికి సూచించారు. కార్యక్రమంలో తొర్రూర్ పట్టణ డివిజన్ నూతన కమిటీ ని ఏర్పాటు చేస్తూ అధ్యక్షులుగా బైరి సందీప్, ఉపాధ్యక్షుడు కోట గణేష్, జనరల్ సెక్రటరీ పెద్ది అనిల్, జాయింట్ సెక్రటరీముక్కెర ప్రశాంత్, అడ్వైజర్ చాపల రాజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అర్జున్, ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో, రాష్ట్ర కోఆర్డినేటర్ నాయకపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్లు ఆరబెట్టి యంత్రము, తార్పాలను పరిశీలన

**చౌటుప్పల్, విశాలభారతి:**
మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు ఉపయోగార్థం చౌటుప్పల్ మార్కెట్కు వచ్చినటువంటి ధాన్యం ఆరబెట్టే యంత్రము మరియు తార్పాలను వ్యవసాయ పరిశీలించడం జరిగినది. తదనంతరం వారు మాట్లాడుతూ చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిలో భాగంగా మార్కెట్ యార్డ్ బయట భాగంలో గల కమర్షియల్ షాప్స్ తిరిగి రిటెండర్ వేసి మార్కెట్ ఆదాయాన్ని పెంచాలని,అదేవిదంగా చౌటుప్పల్ మార్కెట్ యార్డ్ లో మార్కెట్ కమిటీ వారి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని పాలకవర్గ కమిటీ ఏకగ్రీవ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. తధాంతరం మార్కెట్ కమిటీ ఆవరణంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మరియు డైరెక్టర్లు మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి,వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోయ వెంకటేష్,కరెంటు శంకర్,ఢిల్లీ చంద్రకళ,మహమ్మద్ గౌస్కాన్,చిమ్మాల వెంకటరెడ్డి,పబ్బు శ్రీకాంత్ గౌడ్,మర్రి రాజిరెడ్డి,సూర్య వెంకటేష్ గౌడ్,దాచేపల్లి విజయ్ కుమార్,గజ్జల కృష్ణమూర్తి మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



## ఘనంగా హెూప్ ఫౌండేషన్ 10 వ వార్షికోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి, విశాలభారతి:**
హెూప్ ఫౌండేషన్ 10 వార్షికోత్సవ వేడుకలను ఆదివారం చందానగర్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా టిఫిన్ బాక్స్, టిఫిన్ బ్యాగ్స్ ని స్థానికులకు అందచేయడం అందజేశారు. అనంతరం హెూప్ సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ మాట్లాడుతూ ప్రజలకు ఎంతో కొంత సేవ చేయాలని ఆలోచనతో హెూప్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి 10 వసంతాలు పూర్తయిందిని పేర్కొన్నారు. తమ ఫౌండేషన్ సేవలను రానున్న రోజుల్లో మరింత విస్తృతం చేయనున్నట్లు కొండ విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అపర్ణ, సందీప్ లయన్స్ సభ్యులు మహిపాల్ రెడ్డి, గాలి కృష్ణ, మధు సుధాన్ రెడ్డి, భీమ్ రావు , మారం వెంకట్, నూకల సందీప్, బర్క మల్లేష్ యాదవ్, విజయ్ భాస్కర్, విష్ణు మూర్తి, అవేజ్ తదితరులు పాల్గొన్నారు.



## అపూర్వ స్నేహం.. ఆపదలో సాయం

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:**
తమతోపాటు పదవ తరగతి వరకు కలిసి చదువుకున్న స్నేహితుడు హార్ట్ స్ట్రోక్ తో కొన్ని రోజుల క్రితం మృతి చెందాడు. 2008-09 పదవ తరగతి పూర్వ విద్యార్థుల్లో ఒకరైన యాచారం మండలంలోని చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మారోజు సద్గుణ చారి కొన్ని రోజులక్రితం హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు. సద్గుణ చారి కి ఒక కూతురు , కుమారుడు ఉన్నారు. తోటి పూర్వ విద్యార్థులు అంతా ఏకమై తన కుమార్తె పేరు మీద రూ. 50 వేలు ది హైదరాబాద్ డిస్టిక్ కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో 15 సంవత్సరాలుగా డబ్బులు ఫిక్స్ డిపాజిట్ చేశారు. ఆదివారం రిసిప్ట్ ను సద్గుణ చారి భార్యకు అందజేశారు. దీనిపై గ్రామస్తులు హార్షం వ్యక్తం చేస్తున్నారు. స్నేహంలోనే కాదు ఆపదలో కూడా అండగా ఉంటామని నిరూపించారు.



## తట్టుపల్లిలో ఘనంగా బోనాల పండుగ

**కురవి, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం తట్టుపల్లి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పంటలు సమృద్ధిగా పండాలని సిరిసంపదలు కలగాలని ఎలాంటి ఆపదలు రావద్దని కోరుకుంటూ గ్రామ దేవతలకు కుల మతాలకతీతంగా గ్రామస్థులు బోనాలు సమర్పించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఊరేగింపుగా తరలివచ్చి ఊరు బొడ్రాయి వద్దా పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ప్రదర్శనగా ముత్యాలమ్మ తల్లి ఆలయ వద్దకు చేరుకొని ముత్యాలమ్మ తల్లి కి బోనాలు తో నైవేద్యం సమర్పించారు. అమ్మవారికి మొక్కిన మొక్కులను చెల్లిస్తూ మేకపోతులు, కోడిపుంజులు కోసి తమ భక్తినిచాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి బోనాలు

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
అనాజ్ పూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా ఆదివారం ఉదయం అమ్మవారికి అంగరంగ వైభవంగా కుటుంబసమేతంగా వడి బియ్యం పోసి బోనం సమర్పించిన గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా తీజ్ ఉత్సవ వేడుకలు







- గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ
- బయ్యారం మండల కేంద్రంలో తీజ్ నిమజ్జనం
- సంస్కృతి సంప్రదాయం కాపాడటమే మా లక్ష్యం
- గిరిజన సంస్కృతి అజరామం- మాజీ ఎంపీపీ గుగులోతు పద్మావతి రవినాయక్
- ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు శ్రీరామ్ నాయక్
- ముఖ్య అతిథులుగా హాజరై గ్రామస్తులను ఉత్సాహపరిచారు.

**బయ్యారం, విశాలభారతి:**
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తీజ్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తేజ్ ఉత్సవ కమిటీ నాయకులు భూక్య బాబు, మాజీ ఎంపీపీ అడ్వకేట్ కిషన్ నాయక్ లాల్ సింగ్ నాయక్ లు మాట్లాడుతూ... బోర్ బంజారాల ప్రత్యేక ఆరాధ్య పండుగ తేజ్ అని ప్రతి ఏటా ఈ పండుగను పెళ్లి కానీ గిరిజన యువతులు ఘనంగా నిర్వహిస్తారని బంజారాల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేక పండుగ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అజ్మీర రుప్ల, కోటేశ్వరరావు, రాందాస్, చిన్న, రామారావు, లక్ష్మణ్ నాయక్, జరపల శ్రీను, గుగులోత్ లక్ష్మణ్ రావు, రమేష్, రాంబాబు, మాలోత్ రాందాస్, లిబియా, రవీందర్, లాల్ సింగ్, మాన్సింగ్, ప్రసాద్, రంగన్న, గోపాల్ నాయక్, రవి నాయక్, సునీల్, కోటేశ్వరరావు, తేజ్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**కురవిలో...**
మండలంలోని ఎలుకచెట్టు తండా గ్రామపంచాయతీ పరిధిలోని మేగ్య తండా నిన్న సాంస్కృతిక రంగుల హరివిలాసంగా మారింది. ప్రతి ఇంటి ముందు పూలతో, రేగు ఆకులతో, రంగవల్లులతో అలంకరణలు వెలసి, తీజ్ పండుగ ఉత్సాహం ఊరంతా వ్యాపించింది. ఈ సందర్భంగా అతిథిగా హాజరైన మాజీ ఎంపీపీ గుగులోతు పద్మావతి రవినాయక్ హాజరై మాట్లాడుతూ, "తీజ్ పండుగ అనేది మన గిరిజనుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఆచారం. ఈ వేడుకలో పెళ్లి కాని యువతుల ఉత్సాహం, ఆచారాల పట్ల వారి నిబద్ధత మన సంప్రదాయ శక్తికి సాక్ష్యం" అన్నారు. రేగుముళ్లకు నానబెట్టిన శనగలను గుచ్చి చేసిన అలంకరణలు తండా అందాన్ని రెట్టింపు చేశాయి. యువకులు వాటిని సాంప్రదాయ పద్ధతిలో రాల్చడం హర్షం నింపింది. తర్వాత, ప్రతి ఇంటి నుంచి బియ్యపు పిండి, బెల్లం, నెయ్యితో చేసిన తీపి పదార్థాలను ప్రత్యేకంగా అలంకరించిన బుట్టలలో తీసుకువచ్చి పెద్దాయన ఇంటికి చేరువ చేశారు. అక్కడి నుంచి తండా నాయకుని ఆజ్ఞతో డప్పులు మ్రోగిస్తూ, పాటలు పాడుతూ, నృత్యాలతో నది వైపు ఊరేగింపు సాగింది.

తీజ్ బుట్టలను నీటిలో వదిలే ముందు సోదరులు చెల్లెళ్ల పాదాలను కడిగి, ప్రేమగా డబ్బులు ఇచ్చి ఆశీర్వదించారు. నిమజ్జనానంతరం సంప్రదాయ గీతాలతో, "ఘేవూలారయే తోన శారేతీ మంగాయి" పాటల సవ్వడిలో అందరూ తమ ఇళ్లకు చేరుకున్నారు. పండుగ ముగిసినా ఆ ఆనందోత్సాహం తండా గాల్లో తేలియాడుతూనే ఉంది. ఈ వేడుకలో మాజీ సర్పంచ్ లునావత్ వీరన్న, మాజీ వార్డు సభ్యులు బానోత్ లకుపతి, యూత్ సభ్యులు లునావత్ బాలు, గూగులోతు రాము, గుగులోతు సుమన్, పెద్దలు, మహిళలు, యువతులు, యువకులు, తండా పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని పెద్ద తండాలో గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తీజ్ నిమజ్జన మహెూత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే గ్రామ వీధులు పూల పరిమళాలతో నిండిపోగా, డప్పుల మోతతో మోగిపోయాయి. యువతులు సంప్రదాయ వస్త్రధారణలో, తలపై అలంకరించిన బుట్టలతో పాటలు పాడుకుంటూ ఊరేగింపుగా నదివైపు బయలుదేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ బిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు శ్రీరామ్ నాయక్ హాజరై మాట్లాడుతూ.. "తీజ్ పండుగ బంజారా సమాజ ఆత్మగౌరవానికి ప్రతీక" "సంప్రదాయాలను కాపాడుతూ భవిష్యత్తు తరాలకు అందించాలి" అని పిలుపునిచ్చారు.

నదివద్ద బుట్టలను నిమజ్జనం చేసి పంటలు పుష్కలంగా పండాలని, గ్రామం సుఖసమృద్ధులతో నిండిపోవాలని ప్రార్థించారు. పూల వాసన, డప్పుల మోత, భక్తి గీతాలు కలసి పెద్ద తండాను మహెూత్సవ క్షేత్రంగా మార్చాయి.

# వరద సహాయక చర్యల్లో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం



**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:**
హయత్ నగర్ నుండి ఇంజాపూర్ వేలు మార్గంలో జైస్వాల్ ఫర్నిచర్ వద్ద నిన్న కురిసిన భారీ వర్షానికి ఎగువ నుండి భారీ వరద నీరు వస్తుండడంతో అర్ధరాత్రి వరద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి , ఉదయాన్నే సంబంధిత జీహెచ్ యంసి హైడ్రా సిబ్బందితో కలిసి సహాయక చర్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్టం లో మరో రెండు మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచన ఉందని, వాతావరణ శాఖ తెలపడంతో జీహెచ్ యంసి,హైడ్రా అధికారులు అప్రమత్తంగా ఉండాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ ఇ హేము నాయక్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, హైడ్రా సిబ్బంది, బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, జిల్లా నాయకులు యాదగిరి గౌడ్ పరిసరాల కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోండి



**బీజేఎంసీ కమిషనర్ శరత్ చంద్ర**

**రాజేంద్రనగర్, విశాలభారతి:**
ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద రెండో విడతలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి. శరత్ చంద్ర పేర్కొన్నారు. అవకాశాన్ని బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ పరిధిలో నివసించే అర్హత కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డు జిరాక్స్, ప్లాటుకు సంబంధించిన డాక్యుమెంట్లు జిరాక్స్,
ఆస్తిపన్ను చెల్లించిన రసీదు, కరెంట్ బిల్లు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు పత్రాలు జతపరిచి బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోగలరని తెలిపారు.

# కోరిన కోరికలు తీర్చే ముత్యాల లాంటి ముత్యాలమ్మ

**దేవరుప్పుల, విశాలభారతి:**
దేవరుప్పుల మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన బూరుగు ప్రవీణ్ కోరిన కోరికలు తీర్చే ముత్యాలమ్మ తల్లి భక్తి శ్రద్ధలతో ఊరిపై మమకారంతో గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని ముందస్తుగా గ్రామదేవత ముత్యాలమ్మ గుడికి తన సొంత ఖర్చులతో రంగులు వేయించి దేవత మూర్తుల చిత్రపటాలను చిత్ర కళాకారులతో వేయించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు బూరుగు ప్రవీణ్ ను అభినందించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని శాలువాతో ఘనంగా సత్కరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కడారి అంజయ్య యాదవ్ బట్ట యాదగిరి బట్ట బలరాములు బట్ట కొండయ్య బట్ట సైదులు బట్ట పరశురాములు వంగాల మల్లయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



- దేవాలయానికి రంగులు వేయించిన బూరుగు ప్రవీణ్
- బూరుగు ప్రవీణ్ ను అభినందించి సన్మానించిన గ్రామస్తులు

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సోమవారం
11.08.2025
హైదరాబాద్

epaper:vishalabharati.com
www.vishalabharati.com

vishalabharathi Telugu Daily




## వివాహ శుభకార్యాలకు హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి :** రంగా రెడ్డి జిల్లా పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలో వివిధ వివాహ శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ద అంబర్పేట్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఈదమ్మల బలరాం తో పాటు మాడుగుల వెంకటేష్ గౌడ్ జోర్కా రాము ముదిరాజ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.



# దేశంలోనే అసమర్ధ ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్



- ఫామ్ హౌస్ లో పడుకోవటమే- ప్రతిపక్షంలో పోరాడటం చేతకాదు
- వృద్ధులు, వికలాంగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టకపోతే ఉద్యమం తప్పదు
- దివ్యాంగుల మహా గర్జన సన్నాహక సభలో మందా కృష్ణ మాదిగ

**మణుగూరు, విశాలభారతి:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాదని, ప్రతిపక్ష నాయకుడికి అసెంబ్లీకి వచ్చి అధికార పార్టీని అడిగే తీరిక లేదని ఇద్దరూ పేదలను దోచుకునే వారిని అధికార, ప్రతిపక్షాలపై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో జరిగిన భారీ దివ్యాంగుల మహా గర్జన సన్నాహక్ సభకు ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని అసమర్ధ ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ అని మండిపడ్డారు. ఎన్నికల హామీలు ఇచ్చిన విధంగా దివ్యాంగులకు 6000, వృద్ధులకు 4000 పెన్షన్ పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణలో దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. చేయూత పింఛన్ దారులకు ఇచ్చే పింఛన్ వెంటనే పెంచి ఇవ్వాలని లేదంటే సీఎం రేవంత్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలన్నారు. ఏపీలోనూ సీఎం చంద్రబాబు తీవ్ర వైకల్యం గల దివ్యాంగులకు నెలకు రూ.15 వేలు ఇస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేసిన పోరాటాల ఫలితమే నేడు తెలంగాణలో వృద్ధులకు అమలవుతున్న 2000, దివ్యాంగులకు 4000 పెన్సన్ అన్నారు. దివ్యాంగులు, చేయూత పింఛన్‌దారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాల న్నారు. పెన్షన్లే జీవనాధారంగా బతుకుతున్న దివ్యాంగులు, కిడ్నీ బాధితులు, కండరాల క్షీణత గలవారు తదితర అత్యంత పేదలకు చెందాల్సిన నిధులను వందల ఎకరాలున్న భూస్వాములకు రైతు భరోసాగా ఇచ్చారని ఆరోపించారు. కేసీఆర్ మాదిరిగానే సీఎం రేవంత్ రెడ్డి సైతం పెద్దలకు దోచి పెడుతున్నారని విమర్శించారు. ఇక ముందు మోసపోవద్దన్న ఆలోచనతో దివ్యాంగుల గర్జన సభను ఆగస్టు 13న ఎల్బీ స్టేడియం వేదికగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వల్లే పోగు వెంకటేశ్వర్లు, తిరుపతి సోంపల్లి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మండల నాయకులు, వేలాదిమంది ప్రజలు, దివ్యాంగులు, వృద్ధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# కీసర గుట్ట రెడ్డి సంఘం భవనం అధ్యక్షుడుగా రామిడి ప్రభాకర్ రెడ్డి

- - త్వరలోనే అధికారికంగా రెడ్డి సంఘం భవనం ప్రారంభిస్తాం
- - స్థల ధాత గుర్రం మల్లారెడ్డిని కృతజ్ఞతలు తెలిపిన
- సంఘం సభ్యులు



**కీసర, విశాలభారతి:** ఆదివారం కీసర గుట్టలో కీసర గుట్ట రెడ్డి భవనం సంఘం అధ్యక్షకుడిగా కీసర మండల సహకార సంఘం ఛైర్మన్ రామిడీ ప్రభాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న రెడ్డి సంఘం నాయకులు. ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షుడు రామిడి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో కీసర గుట్ట రెడ్డి సంఘం భవనం అధ్యక్షుడు చేసినందుకు అందరికి కృత్ణతలు తెలిపారు. కీసర గుట్టపై ఎంతో విలువైన భూమిని రెడ్డి భవనం కోసం తన సొంత భూమిని విరాళంగా ఇచ్చిన గుర్రం మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు సంఘం తరుపున తెలిపారు. అనంతరం ఈ భవన నిర్మాణం కోసం కృషి చేసిన సంఘం సభ్యులు అందరినీ అభినందించారు. త్వరలోనే అధికారికంగా ఈ రెడ్డి సంఘం భవనం ప్రారంభిస్తాం అని తెలిపారు. ఇక్కడ అందరికీ గదులు అద్దెకు ఇవ్వబడును ఆలాగే అన్ని శుభకార్యాలు చేసుకునే విధంగా మినీ హాల్ కూడా అద్దెకు ఇవ్వబడును అని తెలిపారు. ఉపాధ్యక్షుడుగా మది రెడ్డి నరేందర్ రెడ్డి,గుర్రం కృష్ణ రెడ్డి,జలాల్పురం సుధాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా నల్ల మధుసూదన్ రెడ్డి,కోశాధికారిగా సత్తిరెడ్డి,సభ్యులుగా కందాడి భూపాల్ రెడ్డి,కందాడి నర్సింహమ్మ రెడ్డి,గుర్రం వరకాంత్ రెడ్డి,నల్ల వెంకట్ రెడ్డి,చర్లపల్లి కృష్ణ రెడ్డి,పన్నాల బాల్ రెడ్డి,గుర్రం బాపు రెడ్డి,కందాడి సత్తి రెడ్డి కమిటీ సభ్యులు. అనంతరం సంఘం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డిని స్థల ధాత గుర్రం మల్లారెడ్డిని శాలువ కప్పి సత్కరించిన సంఘం సభ్యులు. ఈ కార్యక్రమంలో కీసర మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్ కుమార్ రెడ్డి,భండారు శ్రీనివాస్ రెడ్డి,బలిజే బాల్ రెడ్డి,బలిజే రాజి రెడ్డి,నాగి రెడ్డి,పినింటి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రియదర్శిని కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే




**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో హయత్నగర్ లోని ప్రియదర్శిని కాలనీ వాసుల కోరిక మేరకు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డితో మాజీ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి కలిసి కాలనీలో పర్యటించి కాలనీ వాసుల సమావేశంలో పాల్గొనడం జరిగింది.

ఓఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలని తక్షణమే పరిష్కరిస్తామని, కాలనీ వాసులంతా కాలనీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడాలీ అని, ఎలాంటి కాలనీ సమస్యలున్న తమ దృష్టి తీసుకొని వస్తే పరిష్కరిస్తామనికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కోసనం వెంకట్ రెడ్డి, మల్లేశ్వరి , చంద్రారెడ్డి, సత్యం, అనిల్ కుమార్, శివ శంకర్, శ్రీకాంత్ యాదవ్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, సీనియర్ నాయకులు, నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కృంగిన రహదారి ఘటన స్థలాన్ని పరిశీలించిన కళ్లెం

**పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:** హయత్ నగర్ జాతీయ రహదారికి అనుకొని ఉన్నటువంటి నేతాజీ కాలనీ ముఖద్వారం వద్ద (బావార్చి ఎదురుగా) శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి భూగర్భ డ్రైనేజ్ ట్రంక్ లైన్ పగిలి దాదాపు అర్ధరాత్రి 12 గంటల సమయంలో జాతీయ ప్రధాన రోడ్డు మార్గం కుంగిందని సమాచారం రావడంతో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హుటాహుటిన ఘటన స్థలాన్ని పరిశీలించి, అటువైపు నుంచి ఎలాంటి వాహనాలు వెళ్లకుండా భారీ గేట్స్ ఏర్పాటు చేయించడం జరిగినది. అదేవిధంగా వారితో పాటు ఘటన స్థలాన్ని పరిశీలించిన జలమండలి అధికారి డీజీయం రాజ్ గోపాల్ , జీవన్ రెడ్డి మిత్రబృందం సభ్యులు పాండాల శ్రీధర్ , శ్రీకాంత్ తోపాటు జాతీయ రోడ్డు విస్తరణ అధికారులు, జలమండలి సూపర్వైజర్ బాలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సూపర్ స్టార్ మహేష్ బాబు జన్మదిన వేడుకలు

**మణుగూరు, విశాలభారతి:** ప్రిన్స్ మహేష్ బాబు 50 వ జన్మదినం సందర్భంగా మణుగూరు మహేష్ బాబు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో మణుగూరులో పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి తమ అభిమాన కథానాయకుని పట్ల తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. తొలుత యువకులు ప్రభుత్వ వంద పడగల ఆసుపత్రిలో ఇటీవల జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రారంభించిన బ్లడ్ బ్యాంక్ కు రక్తం దానం చేశారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు, అదే స్ఫూర్తితో సీ టైప్ ఎదురుగా సంతోష్ నగర్ లోని శ్రీ విద్యాభ్యాస పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు సహా పంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న అతిథులు మాట్లాడుతూ సినీ నటుల అభిమానులు అంటే కేవలం తమ హీరో పట్ల అభిమానానికి మాత్రమే పరిమితం కాకుండా వారి పుట్టినరోజులు సందర్భంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ప్రశంసలు అందుకోవటమే కాకుండా తమ అభిమానం నాయకునికి మరింత దగ్గరవుతూ ఉండటం వారు కూడా గర్వపడే విధంగా చక్కని సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయమని అభినందించారు. రక్తదానం అంటే మరొకరికి ప్రాణదానం చేయటమేనని అన్నారు, వ్యయ ప్రయాసలకోర్చి చక్కటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన మహేష్ బాబు ఫ్యాన్సును అందరూ ప్రోత్సహిస్తూ అభినందించారు. అనంతరం సూపర్ స్టార్ మహేష్ బాబు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వెంకట్ రెడ్డి మేన్స్ అధినేత వెంకట నాగేశ్వరావు, బాలాజీ స్వీట్ అధినేత రంగారావు , ఎస్ వి నాయుడు, కుడిపూడి శ్రీనివాసరావు ,జానపాటి వేణు , మహేష్ బాబు ఫ్యాన్స్ గౌరవ అధ్యక్షులు గోపి . అధ్యక్షులు ప్రదీప్ , ఉపాధ్యక్షులు సర్వేష్ , కాజా, వినయ్,సురేష్,ఆదిత్య, రవి, నిశాంత్, పగిడిపల్లి వెంకటేష్, వర్షిత్, సాత్విక్, పవన్, ప్రవీణ్, ముత్యాలు, రవీందర్, కాజా,సాయి, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ సర్కార్ అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి

**బోడుప్పల్, విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 338వ ఆదివారం జ్ఞానమాల ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ తలరాతలు మాత్రం మారడం లేదని,అవసరాలకు అమ్ముకోవడానికి లేకుండా పోతుంది భవిష్యత్తులో ఉపయోగపడుతుందని భరోసా లేక తరతరాలుగా అసైన్డ్ భూములను నమ్ముకుని బతుకుతున్న తెలంగాణ రాష్ట్ర దళిత రైతుల పరిస్థితి దీనస్థితిలో ఉందని నత్తి మైసయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దళిత రైతులకు అసైన్డ్ భూముల పట్టాలు ఇవ్వాలని,కాంగ్రెస్ సర్కార్ పై నమ్మకం ఉందని నత్తి మైసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య దొంతి రమేష్ ముదిరాజ్ లిక్కర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మాజీ జర్నల్ సెక్రెటరీ,రాపోలు శ్రీరాములు గరుగుల యాకయ్య,చిల్ల అంజయ్య, సవరపు బయన్న ,బంధారపు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## మియాపూర్ లో ప్రేమ్ సాయి మోటార్స్ ప్రారంభం

**శేరిలింగంపల్లి, విశాలభారతి:** మియాపూర్ డివిజన్ పరిధిలోని బికే ఎనక్లేవ్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి ప్రేమ్ సాయి మోటార్స్ ను మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ..డివిజన్ పరిధిలోని బికే ఎనక్లేవ్ కాలనీలో నూతనంగా ప్రేమ్ సాయి మోటార్స్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, కస్టమర్లకు నమ్మకంగా అనుగుణంగా మంచి సేవలను అందజేస్తూ వ్యాపార రంగంలో ముందుకు వెళ్ళాలని సూచించారు. కస్టమర్ల ఆదరణ అభిమానం పొందిన ప్రతి వ్యాపారం ఆదరణ పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ సాయి మోటార్స్ యజమానులు శ్రీనివాస్, వెంకట్, కొడదల ప్రతాపరెడ్డి, ఎంసీ రెడ్డి, సోమిరెడ్డి ప్రతాప్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.